నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

గురువారం 9 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 9, 2023
RANGAREDDY
పేజీలు : 12 PAGES

# నేడు కొడంగల్‌కు మంత్రి కేటీఆర్ రాక



- బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం
- సాయంత్రం 5 గంటలకు కొడంగల్‌లో రోడ్ షో
- కేటీఆర్ దత్తతతో మారిన కొడంగల్ నియోజకవర్గ రూపురేఖలు
- కొడంగల్ అభివృద్ధికి రూ.2 వేల కోట్లకుపైగా నిధులు

6

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నేడు కొడంగల్‌కు రానున్నారు. బీఆర్ఎస్ కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు కొడంగల్‌లో రోడ్ షోలో పాల్గొని ప్రసంగించనున్నారు. నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని రూ.2 వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేసిన మంత్రి కేటీఆర్ రానుండడంతో అపూర్వ స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

– వికారాబాద్, నవంబర్ 8
(నమస్తే తెలంగాణ)





# ఎలమంద మురువంగ..

- గొర్రెల పంపిణీ పథకంతో రంగారెడ్డి జిల్లాలో వేలాదిమంది గొల్ల కురుమలకు లబ్ధి
- మొదటి విడుతలో 11,685 మందికి 2,45,385 గొర్రెల పంపిణీ
- రూ.300కోట్ల వ్యయంతో కొనసాగుతున్న రెండో విడుత పంపిణీ
- జిల్లాలో పెరిగిన గొర్రెల సంపద
- అప్పులు తీసుకునే స్థితి నుంచి ఇచ్చే స్థాయికి ఎదిగిన గొల్లకురుమలు
- ఆత్మగౌరవంతో బతుకుతున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

8

బీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులకు జీవం పోసింది. సబ్బండ వర్ణాల ఉపాధి కోసం ఆర్థికంగా చేయూతనందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నది. గొల్ల కురుమల బతుకులు మారాలి.. వలసలు ఆగాలె.. వలస వెళ్లినవారు వాపస్ రావాలె అన్న సదుద్దేశంతో 'సబ్సిడీ గొర్రెల పంపిణీ' పథకానికి శ్రీకారం చుట్టింది. ఒక్కో యూనిట్‌కు ఒక పొట్టేలు, 20 గొర్రెలను అందించడంతో ఏటేటా రెట్టింపై సిరులు కురుస్తుండడంతో గొల్లకురుమల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయి. జీవాలు అనారోగ్యానికి గురైతే సత్వరం వైద్యం అందించేందుకు సంచార వాహనాలను సమకూర్చింది. ఒకప్పుడు బతుకుదెరువు లేక వలస వెళ్లినవారు సైతం ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో సొంతూళ్లకు తిరిగొచ్చారు. రంగారెడ్డి జిల్లాలో మొదటి విడుతలో భాగంగా 11,685 మందికి 2,45,385 గొర్రెలను ప్రభుత్వం పంపిణీ చేసింది. రెండో విడుత గొర్రెల పంపిణీకి రూ.300 కోట్ల వ్యయంతో ప్రణాళికను సిద్ధం చేసింది. మొదటి విడుతలో పంపిణీ చేసిన గొర్రెలు రెట్టింపు కావడంతో గొల్లకురుమల ఆదాయం పెరిగింది. ఒకప్పుడు అప్పులు తీసుకునే స్థితి నుంచి ఇచ్చే స్థాయికి ఎదిగామని పేర్కొంటున్నారు. ఒకప్పుడు బతుకుదెరువుకోసం వేరే రాష్ట్రాలకు వలస వెళ్లే వారమని, ప్రస్తుతం సర్కారు చేయూతతో ఆత్మగౌరవంతో బతుకుతున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– రంగారెడ్డి, నవంబర్ 8
(నమస్తే తెలంగాణ)



మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌కే గ్యారెంటీ లేదు.. 6 గ్యారెంటీలు మోసమే..

ప్రలోభాలకు లొంగకండి.. కారుగుర్తుకు ఓటేసి అభివృద్ధికే పట్టం కట్టండి

ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధిలేదు..

అధికారం కోసం విపక్షాల కుమ్ములాటలు

షాబాద్‌లో విలేకరుల సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి

6



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మహేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చేరికల జోరు**

# సబ్బండ వర్ణాలు బీఆర్ఎస్ వైపే..

- గ్రామ స్వరాజ్యమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- మహేశ్వరం, గొల్లూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో ఇతర పార్టీలకు చెందినవారు గులాబీ గూటికి..

7

మహేశ్వరం, నవంబర్ 8 : ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి చేరికల జోరు కొనసాగుతున్నది. బుధవారం మహేశ్వరం, గొల్లూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 50 మంది రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సబ్బండ వర్ణాల ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. గ్రామ స్వరాజ్యమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమన్నారు. కరెంటు కష్టాలు, స్కాంల కాంగ్రెస్ కావాలా, సంక్షేమం అందించే బీఆర్ఎస్ పార్టీ కావాలా ప్రజలు ఆలోచించాలన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు.